16 పేజీలు అణా:

సంపుటం 11

—లలిత-



"విశ్వమోహినిలో" ని సుశీల.

# అవి - ఇవి

క్రాంక్రీటు బాంబులను పేరుగల నూతన మారణయంత్రాలను జర్మనులు ప్రస్తుతయుద్ధంలో బ్రిటన్‌పై ప్రయోగిస్తున్నారు. ఇలాంటి కాంక్రీటు బాంబు ఏదైనా ఒక మేడమీద ఒక్కటి వేసినాచాలు 3, 4 అంతస్తులపైనా బ్రద్దలు చేసుకొని క్రిందపడి ప్రేలుతుందట.

బాంబులను లోహాలతో చేయుటకు తగినంత లోహం దొరుకకపోవుటచే వాళ్ళ విమానికులు ఇలాంటి కాంక్రీటు పెట్టెలలో పెట్టబడిన బాంబులనుపయోగిస్తున్నారట.

★

నమ్మండి. నమ్మకపోండి. ఒక ఊరపంది కడుపులో ఒక ఏనుగుపిల్ల పుట్టింది.

పాలకొండతాలూకా దేవుదళ గ్రామ కాపురస్థుడు కలివరపు రాము పెంచుచున్న ఒక ఊరపంది కడుపున గత 26 తేదీ ఉదయం ఒక ఏనుగుపిల్ల జన్మించిందట. అది 5 గంటలకాలముండి విగతజీవి అయిందట. ఈచిత్రం చూడడానికి చుట్టుపట్లవారక్కొటికి పోర్లబడుచున్నారట.

★

లండన్‌లో జె. ఆర్. బి. బ్రౌన్స్‌కె అను 60 సం॥ల ముదుసలి ఒకడుండేవాడు. మనమంతా అన్నంతింటే ఆయన గడ్డితినేవాడట. యుద్ధం ప్రారంభమైనప్పటినుండీ అతనికి మరీ సందు చిక్కింది. తనవిధానాన్ని దేశానికిచాటి తిండికి కరవురాకుండా చేయాలనుకొన్నాడీ పెద్దమనిషి.

గడ్డితినడం హెచ్చించాడు. పైగా ఇతరులను తినమని ప్రోత్సహించేవాడు. భార్యఎంతో దూరం మొరపెట్టుకుంది. కాలంజరిగింది. వచ్చిందాయనకు అత్యంతమైన కడుపునొప్పి. ఆస్పత్రికి తీసుకొని వచ్చారు. ఇంకేముంది? యమధర్మరాజు తన మ్యాటీశాను ఇరకేర్చాడు.

పాపం! చేయదలచినపని మంచిదే. కాని అతని ఉద్యమంలో శాస్త్రజ్ఞుల తోడ్పాటుండి వుండిన ఎట్లు పరిణమించెడిదో? ఇంతటా అతనికి 'దేశోద్ధారకుడు' అనికీర్తి వచ్చేయోగంలేదు.

★

అన్ని వింతలకన్నా అధికమైనవింత. వింత వివాహాలు ఎందరో ఎన్నోరకాలుగా వివాహాలనుగూర్చి సమస్యా పరిష్కారం చేస్తున్నారు. స్త్రీకి పురుషునివలె స్వాతంత్ర్యం ఇప్పించాలనని పోరాడుతున్నారు. గాని, ఇదేందిబాబో!

ఒకక్రొత్తగా ఏర్పడిన సంఘం ఆడువారు మగవారికి తాళికట్టే పద్ధతిని ప్రవేశపెట్టి స్త్రీ స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించవలసినట్లు తీర్మానము ప్యాస్ చేస్తారట.

స్త్రీస్వాతంత్ర్యం ఈపద్ధతిచే లభిస్తుందని ఇప్పుడే స్త్రీలంతా తమ మాంగల్యాలు తమ భర్తలకు తగిలించకుందురని నాప్రార్థన.

★

ద్వీప ఐలండులో, వృప్పకాలి, నాలి అను సముద్రప్రాంతములలో నున్న గ్రామము సమీపంలో ఒక తిమింగిలముకొట్టుకొనివచ్చెను. దానిపొడవు 12 గజములు, వెడల్పు 3 గజములు, ఎత్తు 5 గజములు కల్గియున్నది. ఇంత అపూర్వమైన చేపయొక్క దంతములు, వెన్నెముక చాల పెద్దవిగానున్నది. అశేషజనం దీన్ని చూడడానికి వెళ్లుచున్నారు.

★

'బత్తాయి నారింజపండ్లు' అంటాము. దానికికారణం. ఆపండ్లయొక్క అంట్లు మొదట 'బటేవియా' అనే తోటనుండి తీసుకొని రాబడ్డాయి. అందుచేత బటేవియానారింజ అనేపేరు క్రమేణ బత్తాయి నారింజఅని మారింది.

★

'భాగ్యనగరం.' ఇది నైజాంను ముఖ్యపట్నం అయిన హైదరాబాదును మారుపేరు. ప్రప్రథమంలో భాగ్యనగరమనేపిల్వబడేది. గోల్కొండపట్టణం అనారోగ్యమైనప్రదేశమైనందునఅప్పటి మల్తానుగానుండిన కులికుతుబ్‌షా (1581-1611) మూసీనదికి దక్షిణమున ఈ పట్టణమును నూతనముగా నిర్మించెను. అట్లు నిర్మించి దానికి తన ఉంపుడుగత్తె అయిన 'భాగ్మతి' అను పేరు పెట్టెను. ఇప్పటికినీ ఆ పురవాసులా పేరును మరువలేదు.

★

ఉత్తరప్రత్యుత్తరాలు జరిపే విధానాలలో 'ఫోనోపోస్టు' విధానం ఒకటి. దీనిలో మనం మామూలుగా ఉత్తరం వ్రాసినట్లుగాకే, మనం మాట్లాడే మాటలనుగూడ పోస్టులో పంపుతారు. మనము మాట్లాడదలచుకొన్నదానిని గ్రామఫోనురికార్డుమీదకు ఎక్కిస్తారు. మనము ఇచ్చే అడ్రసుకు ఈరికార్డును పంపుతారు. దానిని మనమనిషి, ముంగర పోస్టువారు వినిపిస్తారు. ఈరికార్డు అట్టతో చేయబడి సులువుగా వుంటుంది. దీనికే 'ఫోనోపోస్టు' విధానమని పేరు. ఈవిధానం1935 నుండే అమెరికాలోని బ్యాంకస్‌విస్సులో వున్నది.

★

మానవుని మెదడు (Brain) యొక్క సరాసరి బరువు 48 ఔన్సులు. అంతకన్నా ఎక్కువగా వుండడం ఆశ్చర్యమే. ఈమధ్య టియార్ట్రాట్‌స్కీగారి మెదడును తూకంవేయగా అది 56 ఔన్సులు బరువున్నట్లు కనుగొనబడింది. మెక్సికన్ వైద్యులు కనుగొన్న మెదడులలోకెల్ల ఇదే పెద్దదట.

కాని ఇంతకన్నా ఎక్కువబరువుగల మెదడులు కనుగొనబడక పోలేదు. 1849 లో ఒక ఆంగ్ల తాపీవాడు చనిపోగా వాడి మెదడు 67 ఔన్సుల బరువుండిందట. ఆదే శతాబ్దంలో ఒక రష్యన్ నవలాకారుని మెదడు 94 ఔన్సులు తూగినట్లు ప్రతీతి. ఇప్పటివరకూ యావత్ప్రపంచంలోనూ ఇదే పెద్దదిగా పరిగణింపబడుతూ వుంది.

★

మెదడు పరిమాణానికీ, దానియొక్క మేధాశక్తికి ఏమి సంబంధం?

మెదడు పరిమాణానికీ బుద్ధికీ సంబంధంముంది. శాస్త్రజ్ఞుల పరిశోధనల ఫలితంగా మెదడు పరిమాణంలోని హెచ్చుదల బుద్ధిబలంలోని హెచ్చుదలకేమీ కారణమయ్యేటట్లు కనబడలేదు గాని మెదడు పరిమాణంలోని తగ్గుదలమటుకు బుద్ధిబలంలోని తగ్గుదలకు కారణమయ్యేటట్లు రూఢిగా కనుపించింది. బుద్ధిబలం తక్కువగా వుండేవారి మెదడులను పరీక్షించగా మామూలుగా వుండవలసిన వానికంటే బరువు తక్కువగా తూగినవట.

---


వస్తూన్నవి! ★ వస్తూన్నవి!!

జగద్విఖ్యాత ఆంగ్లకవి షేక్స్పియర్

"మర్చంట్ ఆఫ్ వెనిస్"

అనుసరించి

తమిళములో తయారుచేసిన చిత్రము

★


ఆయా దృశ్యాలకు తెలుగు అక్షరాలతో

ఫిలిములో ప్రదర్శించడ మవును—

★




నవంబరు మాసములో తెలుగు దేశములో విడుదల



మహాత్మగాంధీ జీవితము

జాతీయోద్యమ పరిణామము

1912 లో సత్యాగ్రహము ఆరంభము అయింది మొదలు

1940 త్రిపురి కాంగ్రెసు వరకూ గాంధీ జీవితము-

నిజాం: మైసూరు: ఆంధ్రజిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు—

హేమలతా పిక్చర్సు, 61 గోవిందప్పనాయకన్ వీధి, మద్రాస్.

# మాజీ స్పెయిను అధ్యక్షుని మృత్యువు

స్పెయినుదేశం ప్రజాస్వామికంగా వున్న రోజుల్లో అధ్యక్షుడుగానుండి, ఫ్రాంకో సైన్యాలతో పోరాడిన డాక్టరు మాన్యుయలు అజానా గారు ఫ్రాంసుదేశంలో మాంటు ఆబను అనే ప్రదేశంలో 67 వ ఏట గత శీవులైనారు.

## జీవిత సంగ్రహం.

అల్కాలాడీ హేనెరీస్‌లో 1880 వ సంవత్సరాన అజానా జన్మించినాడు. పారిసునగరంలో విద్యాభ్యాసంచేసి, బారిష్టరు పట్టాన్నిపొందినాడు.

కాని బారిష్టరువృత్తిలో అజానాకు శ్రద్ధ లేకుండా పోయింది. ఆయన తత్వానికి అదిగిట్టలేదు.

వ్యాసాలు, నాటకాలువ్రాస్తూ, సారస్వత ప్రపంచంలో ప్రయాణం సాగించాడు. గొప్ప నవలాకారుడని, మహిమగల రచయితయనీ అచిర కాలంలోనే అజానాపేరు గడించినాడు. చివరికి డాక్టరు అఫ్ లెటర్సు బిరుదంకూడా పొందగలిగినాడు.

రాజకీయాల్లోకూడా అజానాకు అభిరుచి మెండు. 500 ల సంవత్సారాలనుంచీ స్పెయిను దేశాన్ని పరిపాలిస్తూ, కృశించి కుళ్లిపోయిన రాజరికపు హయామును తొలగించవలెనని కృషి చేస్తుండే పక్షపు పక్షంలో అజానా సభ్యుడుగా చేరినాడు.

1939 లో రాజరిక సౌధంనిర్మూలం కాగానే ఏర్పడిన తాత్కాలిక కాబినేట్ యుద్ధమంత్రిగా అజానా ప్రవేశించినాడు. కాబినేట్‌కు నాయకుడైన జామోరా తాముచేస్తానన్న కార్యక్రమ మంతా అమలు పరచలేక పోయినాడు.

చర్చియొక్క ఆస్తిని ప్రభుత్వంవశం చేసికొని కాథలిక్ చర్చిని రద్దుచేయవలెనని అజానా సాహసించాడు. అందుకోసంతన అధ్వర్యం క్రిందనే నూతన కాబినెటు నిర్మాణం చేసినాడు.

దేశంలో అల్లకల్లోలం జాస్తిఅయిపోయింది. అజానా అధ్యక్షపదవిని విరమించుకోవలసి వచ్చినది. అజానా అతివాదాన్ని మితవాదులు తీవ్రంగా ఎదుర్కొన్నారు.

కాని అమితవాద మంత్రివర్గంకూడా ఎక్కువ కాలం శాసించలేక పోయింది.

మళ్లీ 1936 వ సంవత్సరం అజానా అధ్యక్షుడైనాడు. ఏప్రెలు 15, 1939 లో ఫ్రాంకో సైన్యాలు తిరుగుబాటును లేవదీసినవి. అజానాకు అలివిగాలేదు.

అజానాకు మంత్రివర్గమంతా ఫ్రాన్సుదేశానికి పరారైరావలసి వచ్చింది.

రెండు సంవత్సరాలుగా ఫ్రాన్సులోనే విశ్రాంతితీసుకుంటూ అజానాకాలం వెళ్లబుచ్చినాడు.

---


# నర్సూస్

ఈ క్రింది స్థలాల్లో క్రొత్తగా బ్రాంచీలు ఏర్పడతాయి.

నాగపూర్ (మహాజన్ బిల్డింగ్సు, మెయిన్‌రోడ్డు, సీతాబుల్డీ)

కాకినాడ (7/1983 మెయిన్‌రోడ్డు)

కాలికటు (రామమోహన బిల్డింగ్సు, హజూర్‌రోడ్డు)

త్రివాండ్రం (1407 & 1408 చాలైబజారు)

నాగర్ కోయిల్ (3402, బాలమోర్ రోడ్డు)

మరియు

తిన్నెవెల్లి (69, 70 & 71 నార్టుకార్ స్ట్రీట్)

సర్వజనులచే విరివిగా వాడబడే కల్తీలేని స్వచ్ఛమైన నర్సూస్ కాఫీ & టీ సప్లయి చేయబడును.

లేటెస్టు మెషీనరీకి ప్రసిద్ధిజెందిన చక్కని మేనేజ్‌మెంటు గల్గిన కంపెనీ ఇది.

నర్సూస్ మాన్యుఫాక్చరింగు కంపెనీ, హెడ్ ఆఫీసు:- సేలం.

దక్షిణ ఇండియా అంతా బ్రాంచీలు వ్యాప్తమై వున్నవి.



మట్టెంపాడు బీడు అంటే సుప్రసిద్ధమైనది. బాగా గడ్డిబట్టేది. 3 మాసాలు బాగా మేత ఉంటుంది. నవంబరు నుండి జనవరి వరకు మేపు కొనుటకు వసతిగా ఉండును—

షుమారు నెరాల విస్తీయున్నది. కొంతగాని

**మట్టెంపాడు బీడు మేతకు యివ్వబడును-**

యిద్య యుక్తము కలిగి అంతాగాని ఇవ్వబడును.

ఈబీడు పొదలకూరురోడ్డు 11-వ మైలులో రోడ్డుకు దక్షిణంగాఉంది. ప్రయాణానికి మోటారుబస్‌ల సౌకర్యంగద్దు.

వివరాలు యీ క్రిందివారివల్ల తెలుసుకొనవచ్చును.

ఇన్‌కంటాక్సుఆఫీసు ఎదుట, తొగతోట, నెల్లూరు. —బంధువుల నరిసింహమూర్తి. బి. ఏ., బి. ఎల్.


# మాడుగుల ఏజన్సీ దురంతాలు

## లంచగొండితనం.

పోలీసువారు కొందరిని అరెస్టు చేయుదుమని బెదరించి వారివద్దనుండి కొంతలంచము పుచ్చుకొని వారలను విడుచుచున్నట్లు రిపోర్టులు గలవు. నేను ఒకగ్రామమునకు వెళ్లునరికి పోలీసులుచాలదని నిరాకరించిన లంచము మొత్తమును ఒకరు పట్టుకొనివచ్చిరి. నేనా విషయమును పూర్తిగా విచారించి రిపోర్టు చేయవలసినదని చెప్పితిని. ఏజన్సీలో ప్రస్తుతం పోలీసులే ప్రభువులైయున్నారని నేను గ్రహించాను.

## ముఠాదార్ల అత్యాచారాలు.

పోలీసుల సహాయంతో ముఠాదార్లు చేయుచున్న అత్యాచారాలు వ్రాయశక్యముగావు. తుక్కుగొలుసులతో రైతులను వారిఇండ్లవద్ద నిర్బంధించుచున్నారు. కాంగ్రెసులో ఎందుకు చేరారని బెదరిస్తున్నారు. ముఠాదార్లు లైసెన్సు లేకుండానే తుపాకులను యథేచ్ఛగా ఉపయోగిస్తున్నారు. స్థానిక పోలీసులకీవిషయం తెలిసినన్నూ పరస్పర సంబంధ కారణంతో వారు ఊరుకుంటున్నారు.

## నన్ను చంపుటకై ప్రయత్నం.

22-10-40 తేదీని ఏజన్సీలో కొన్నిగ్రామముల నుండి బడలికతోవచ్చి నడింపిధి గ్రామములో పరుండగా రాత్రి 11.30 గంటలకు ముఠాదార్ల ప్రోద్బలమున ఒకడువచ్చి నన్నుచంపుటకు ప్రయత్నించి నాగుండెలపై కడుపుపై గ్రుద్దుముననున. ఆరంభముననే నాకుతెలివి వచ్చినది. కాని ఊపిరి సరిగారానందున మాటరాకపోయెను. ధమ ధ్వనిమాత్రము వినవచ్చినది. దానితో నా ప్రక్కనున్నవారు లేవగా వాడుపారిపోయెను. బ్రతికి బయట పడితిని.

## ప్రభుత్వ కర్తవ్యం.

ఏజన్సీ రైతులలో కల్గుచున్న ఈ ఆందోళనను గూర్చి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించవలెను. రైతులుకొందరు గత 29 వ తేదీ నర్సీపట్నం కలెక్టరు వద్దకు రాయబారానికి వెళ్లియున్నారు. కొన్ని పిటిషన్లు పెట్టబడినవి. వీటినాధారముగా చేసికొని ప్రభుత్వ ఉద్యోగులు ఏజన్సీలలో జరుగుచున్న దురంతాలను సమగ్రంగా విచారించి రైతాంగమునకు న్యాయము ప్రసాదించనిచో పరిస్థితులు విషమించవచ్చును. అట్టివిషమ స్థితికి ప్రభుత్వమే కారణమయ్యెదరు. కాబట్టి ఇప్పుడైనను ప్రభుత్వం శ్రద్ధవహిస్తుందని నమ్ముతూ బహిరంగవిచారణ జరుపవలసిందని కోరుచున్నాము.

యన్. నరసింహమూర్తి,
విశాఖజిల్లా రైతుసంఘ కార్యదర్శి.

# నైజాముకు రాయలసీమ

## శ్రీకోటిరెడ్డి షరత్తులు.

"ఇప్పుడు బ్రిటిషు ఇండియాలో ఉన్న ఆంధ్ర మండలములను నైజాము గారికి వశపరుచుటకు ఆంధ్రులు అంగీకరించవలెనంటే బ్రిటన్ దేశములో చక్రవర్తి గారివలెనే ఆంధ్రదేశములో నైజాము గారు పరిమితాధికారములుగల పాలకుడుగా కాన్‌స్టిట్యూషనల్ రూలరుగా ఉండుట కంగీకరించవలెను. అట్లే కర్ణాటక దేశమునకు మైసూరు మహారాజాగారు పరిమితాధికారములుగల పాలకుడుగా వుండవలెను." అని గత 28 వ తేదీనాడు దక్కన్ హైదరాబాదులో ఆంధ్రవిద్యార్థుల సభలో మాట్లాడుచూ, మద్రాస్ అసెంబ్లీ సభ్యులున్నూ, పశ్చిమాంధ్ర నాయక ప్రముఖులలో నొకరును అయిన శ్రీ కోటిరెడ్డిగారునుడివిరి.

---

# డిటెన్యూల పరిస్థితిపై విచారణ చేయాలె.

## కేంద్రశాసనసభకు తీర్మానం.

నవంబరు 15 వ తేది కేంద్రశాసన సభలో చర్చించడానికి తేబడిన తీర్మానాలలో ఈక్రింది తీర్మానం ఒకటి.

ఇండియా రక్షణచట్టంక్రింద నిర్బంధించబడిన డిటెన్యూల పరిస్థితిని గురించి విచారణ చేయడానికి ఒకసంఘాన్ని నియమించాలని యన్. యం. జోష్సిగారు ఒకతీర్మానంతేగా దానికి యన్. యన్. బెనర్జీగారు ఈక్రింది సవరణ ప్రతిపాదన తెచ్చారు.

"వాక్‌స్వాతంత్ర్యం, సభలు, పత్రికలు, వీటితో ఇండియాచట్టం నిబంధనలకు ఎంతవరకూ జోక్యంవుంది"

# నెల్లూరు ముచ్చట్లు:

—విమర్శకుడు.

## కొమరిక అరెస్టులు.

వెన్నూరు నారాయణరెడ్డి యింటిమీదకు 30 తేది దొమ్మిగావచ్చి 25 పుట్లువడ్లు, నగలు, ప్రోనోట్లు, రికార్డులు, గృహోపకరణాలు, వగయిరాలు తీసుకపోయినారని చేసిన పోలీసురిపోర్టు మీద యీ క్రిందివారిని అరెస్టు చేసిరి.

### అరెస్టు అయినవారు.

1. పొన్నలూరు లక్ష్మీనర్సారెడ్డి
2. ఇందుపూరు సుబ్బరామరెడ్డి (సైన్యాధిపతి)
3. బత్తిన వెంకటసుబ్బారెడ్డి
4. పెనుబల్లి కృష్ణారెడ్డి
5. మద్దెల ఆదినారాయణ
6. ఊడతా శంకరయ్య
7. బత్తిన బలరామిరెడ్డిగారలు,

వీరిని 31 తేదిన పోలీసువారు అరెస్టుచేసి 1 తేది సాయంత్రం రిమేండుకు సబ్ మేజిస్ట్రేటు కోర్టుకు హాజరుపెట్టగా సబ్ మేజిస్ట్రేటుగారు తక్షణం, అప్పుడే నిమిషాలమీద ప్రొద్దుపోయిందాకావుండి జమానుమీద విడుదలజేసి పోయినారట. చేవ!!!-?

★

దొమ్మి జరిగినప్పుడు బందోబస్తు డ్యూటీలో వున్నయిద్దరు కానిస్టేబిల్సు ఏం చేస్తున్నారు?

★

దొమ్మిజరిగిన ముందుక్షణంలోనో వెనుకక్షణంలోనో కొమరికకువచ్చిన సబ్ యిన్‌స్పెక్టరు ఏం చర్య పుచ్చుకొన్నాడు?

★

ఈదూరుకేసు సందర్భంలోను, ఇందుకూరుపేట హిందూమహమ్మదీయ గలాటాలోను, కొమరిక పార్టీ విషయాల్లోను, సబ్ ఇన్‌స్పెక్టరుయొక్క అసమర్థతే కనపడుతున్నప్పుడు యీ ప్రొబేషనర్ సబ్ యిన్‌స్పెక్టరును అధమం ఎందుకు మార్చకూడదు? ఒకవేళ సూపరెంటుగారికి దయవుంటే మరొకమంచి ప్రదేశమే యివ్వమను ఎవడొద్దన్నాడు?

అసలు యిందుకూరుపేట స్టేషన్ పెద్దది. ఇక్కడ సమర్థుడైన సబ్ యిన్‌స్పెక్టరు ఉండాలె. ఆమాట సూపరెండెంటు గారు ఎందుకనుకోవడం లేదో?

★

ఈకొమరిక పార్టీల విషయంలో పొన్నలూరు రాఘవరెడ్డిగారిని నేనొకమాట అడుగుతున్నా!

సార్! ఆస్తినీది. పార్టీకిఅయ్యే ఖర్చులునీవి. అలాంటప్పుడు నాకేమి సంబంధంలేదని యింకా చేతులు ముడుచుకొని కూర్చుంటావా? లేక మీ పెదనాయన చేతులు, కాళ్లు పట్టుకొని ప్రతిమాలయినా పార్టీలను సమరస పెడతావా? దీన్తో మీ ప్రతిష్ట హెచ్చుతున్నదని పొరపాటుబడతావేమో? నాశనమై పోతున్నదని నమ్మండి.

మిస్టర్ రెడ్డీ! కొమరికలో ఆడవాళ్లు పిల్లకాయలు, ప్రాణాలు అరచేతుల్లో బెట్టుకొని గజగజ వణికి పోతున్నారు. ఇంకానీవు ఉదాసీనం వహిస్తానంటావా?

●

## గూడూరు పెద్దలకు.

పంచాయితీ అధ్యక్షులు లక్ష్మీనారాయణరెడ్డిగారు యుద్ధకమిటీ సభ్యులని, యుద్ధఫండుకు సహాయపడమని ఉపన్యసించాడనీ, వసూలుచేస్తున్నాడనీ- మరొకచేత్తో కాంగ్రెసు ఫారాలు తీసుకొని సభ్యులను చేయుస్తున్నాడనీ ఏమేమో వ్రాస్తున్నారు ఆవూరి కాంగ్రెసుయువకులు.

లక్ష్మీనారాయణరెడ్డీ! నీకు నేను చెప్పే సలహా ఒకటి. అందలంలో ఒకకాలు అరుగుమీద ఒకకాలు పెట్టొద్దు! అందలమూ పోగిపొయ్యేది, అరుగా నిలిచివుండేది. వాటిరెంటిమీద చెరొక కాలు బెట్టావంటే అధఃపాతాళా క్రిందబడతావు. కావున ఏపక్షంలోనో ఒకపక్షంలో దృఢంగా నిలబడు. అప్పుడు నిన్నెవడు ఆక్షేపించడు.

★

మాదేశిరెడ్డి శేషురెడ్డిమీదకూడా యిదే కంప్లయింటు వచ్చింది.

ఓరే నాయనా శేషయ్యా! అకాంగ్రెసువాతనెందుకురా అలా ఏడిపిస్తావు?

ఇంతకూ అచిల్లకూరు భూములు ఏడిపిస్తున్నవి అవన్ని ఏంచేయమంటారు!

---

## జమీన్ రైతు మీటింగు

వెంకటగిరి తాలూకా కించల విషయంలో వెనుక జరిగిన రాజీకి భిన్నంగా ఎస్టేటువారు ప్రవర్తించినందున ఏర్పడ్డ పరిస్థితులనుగూర్చి కర్తవ్యము నిర్ణయించుటకు 17-11-40 తేదీ ఆదివారం నాడు మధ్యాహ్నం మూడుగంటలకు వెంకటగిరిలో జిల్లాజమీన్ రైతు సంఘంవారు సమావేశ మౌదురు. కావున సభ్యులేగాక వెంకటగిరి తాలూకాఅన్ని గ్రామాలనుండి ముఖ్యరైతులు విచ్చేయ వలసినదిగా ప్రార్థన.

—ప్రెసిడెంటు.

## కొత్త పన్నులు-

ఇకంటాక్సు నూటికి 25 రూపాయిలవంతున సర్ చార్జీ విధింపు చేయబడుతుందట.

★

తపాలా, తంతి చార్జీల హెచ్చింపువల్ల కవరు అణాకానీ, బుకుపోస్టు ముక్కాలనీ, అవుతాయట. తంతిచార్జీలు మాములువాటికి ఒక్కణా అధికంగానూ, అర్జంటువాటికి 2 అణాలధికంగానూ, వసూలుచేయబడునట. సామ్రాజ్య దేశాలకు పంపేఉత్తరాలకు $2\frac{1}{2}$అణాలబదులు $3\frac{1}{2}$అణాలబిళ్లలు అంటించవలెనట. ట్రంకు టెలిఫోనుమీద 10వ వంతు చార్జీ హెచ్చింపువుంటుందట.

---

## రూజువెల్టే మళ్లీ అమెరికా అధ్యక్షుడు

మూడవసారి అమెరికా అధ్యక్షుడుగా ఎన్నుకోబడినాడు.

## నెల్లూరు డి. ము. కోర్టులో

O. S. No. 193 of 1940.

నెల్లూరు పర్మనెంటుఫండు లిమిటెడ్ వాది.

దొ డి రి.

(1) కొండపల్లి నారాయణరావు, (2) ఆ కృష్ణస్వామిరావు, (3) ఆ వెంకటసుబ్బారావు, 2, 3 ప్రతివాదులు మైనరు లయినందున గార్డియను తల్లి రుక్మిణమ్మ. ప్రతివాదులు.

యీ నెంబరు దాఖలయిన నెల్లూరు పర్మనెంటు ఫండువారు తమకు చెందవలసిన అసలు మానం బాకీ రు 3781-1-7 లు రాబట్టుకొనుటకు ప్రతివాదులమీద దావా తెచ్చినందుకు ప్రతివాదులకు దావానోటీసు నిమిత్తం 12-11-40 తేదీకి వాయిదా వేయబడి యున్నది. కాబట్టి ప్రతివాదులు స్వయముగా గాని వకీలుగారిద్వారా గాని కోర్టుకు హాజరయి తమ ఆక్షేపణ తెల్పుకొనవలసినది. లేనియెడల వాది పక్షమందు తీర్మానించబడును.

నెల్లూరు 8-11-40 } చిప్పకుల కృష్ణస్వామి, వాది ప్లీడరు.

---

5-12-40

జ్ఞాపకముంచుకోండి.

వీనుల విందుగా విని
కనుల పండువుగా చూచి
ఆనందింతురుగాని.

విరాటాబాయి
9 కేంద్రాల్లో విడుదల

నవ్యకళా ఫిలిమ్స్ లిమిటెడ్, మద్రాసు.

# యుద్ధ డైరీ-

31 తేదీ.

లండన్‌పై జరిగిన దాడిలో ఇటాలియను విమానములు పాల్గొనియుండునను సందేహం. జర్మను విమానములు బ్రిటీషుకోస్తాను సమీపించకముందే బ్రిటీషు విమానములు వాటిని చుట్టుముట్టి తరిమివేసినవి. అందుచేత నష్టమేమియూ కలుగలేదు.

★

1 తేదీ.

లండన్‌పై శత్రువిమానములు జరిపిన వైమానిక దాడుల ఫలితంగా ధర్ స్టన్సుహోలు, ఇంకా లీవెస్టరు స్క్వేరులో పెక్కు చారిత్రాత్మిక కట్టడములు కూలిపోయినవి.

★

2 తేదీ.

జర్మను విమానములు అల్ప సంఖ్యాకములుగావచ్చి లండన్‌పై బాంబులను వేసినవి. బ్రిటీషు పైటరు విమానములు వానిని ఎదుర్కొనగా పారిపోయినవి. ఎక్కువ నష్టాలులేవు.

★

3 తేదీ.

లండన్‌పై జర్మను వైమానికదాడి జరిగినది. 9 జర్మన్ విమానాలు పడగొట్టబడెను. ఒక బ్రిటీషు విమానమైననూ నష్టంకాలేదు. లండన్ నగరములో ప్రఖ్యాతిభవనం కెన్సింగ్టన్ పాలెస్ నష్టపడినది.

రాయలు విమానదళం జర్మనీపై బాంబులవర్షం కురిపించగా మంటలు 150 మైళ్ల దూరమువరకూ కన్పించెను. గతవారంలో జర్మనీపై 187 విమానదాడులు జరిగినవి. వీనిలో 89 విమానాశ్రయముల పయిన 21 నూనె ఉగ్రాణముల పయిన, దాడిగావింపబడెను.

★

4 తేదీ.

బ్రిటన్‌పైకి చాలతక్కువగా జర్మను విమానములు వచ్చినవి. అపాయాలు చాల తక్కువగా కల్గినవి. ఒకశత్రువిమానం నాశనమైనది.

★

5 తేదీ.

చెప్పతగినంతగా దాడులు జరుగలేదు.

★

6 తేదీ.

గతసోమవారం రాత్రి విమానదాడి హెచ్చరికచే శత్రువులు కార్మిక నివాస ప్రాంతములపైదాడులు సల్పిరి. 7 శత్రువిమానాలు మాత్రం నాశనమైనవి. ఒకేవారంలో 87 జర్మన్ విమానాలునష్టం 27 బ్రిటీషు విమానాలునష్టం.

—

## నెల్లూరు వార్తలు.

### అసమ్మతి సభలు.

నెల్లూరుటవును కాంగ్రెసు కమిటీ యాజమాన్యాన తిప్పరాజువారి సత్రంవద్దను, విద్యార్థి సంఘంవారి యాజమాన్యాన పురమందిరంలోనూ జవహరులాలు నెహ్రూగారి నిర్బంధమునకు అసమ్మతిని తెల్పుటకై బహిరంగసభలు జరుపబడినవి.

### హర్తాళం.

జవ్హారిలాల్ నెహ్రూగారి అరెస్టుపై అసమ్మతిని ప్రకటిస్తూ నెల్లూరులో 2 వ తేదీవాడు యావత్తుబజారు, హోటళ్లు మూయబడినవి. టౌన్ అంతా హర్తాళం జరిగింది.

★

### పబ్లిక్ రేడియో.

నెల్లూరు పురపాలక సంఘంవారు పబ్లిక్ కోసరం నొక రేడియో మంచుటకై రు 1000 లను శాంక్షన్ చేసిరి.

★

### శ్రీకృష్ణ విగ్రహము.

నెల్లూరులోని మూలప్పేటలో మహమ్మద్ ఖుదూసుభాషా సాహెబ్ గారి ఇంటియొక్క తోటలో తే 1-11-40 దీన పూలచెట్ల కోసం భూమిని త్రవ్వుచుండగా శ్రీకృష్ణుని విగ్రహం దొరికినది. ఆ విగ్రహముయొక్క సర్వన్ని చెప్పనలవికాదు. శంఖుచక్రములు పిల్లంగ్రోవి వాయించు చున్నట్లు కలదు. విగ్రహంఎత్తు షుమారు 3½ అడుగులు, వెడల్పు 2½ అడుగులు. ఈచిత్రాన్ని చూడడానికి ప్రజలు తండోప తండాలుగా వస్తున్నారు.

ఇక్కడ సందర్భోసమారాధనలుకూడా జరుగుచున్నాయి. తే 5 దీ సాయంత్రం ఆ గుంపులో ఒక చిన్నబిడ్డ కాలిగొలుసు పోయింది.

ఇలాంటి జనసమ్మర్ద సమయంలోనైనా పోలీసులు జాగ్రత్తపడ వవసరంలేదా?

★

### ఇందుకూరుపేట గలాటా.

నెల్లూరుకు 10 మైళ్లదూరములోవుండే ఇందుకూరుపేటలో 3 వ తేదీ హిందూ మహమ్మదీయులకు సంఘర్షణ జరిగింది. కొందరికి గాయములు తలిగినవి. 10 మంది హిందువులు 7 గురు మహమ్మదీయులు అరెస్టు చేయబడిరి.

—

### పంచాయితీల రద్దు.

విశాఖపట్నం జిల్లాలోని సోంపేట పంచాయితీ బోర్డును, గుంటూరు జిల్లాలోని పెదకాకాని పంచాయితీబోర్డును ఒక సంవత్సరము పర్యంతరము గద్దుచేయుచూ మద్రాసు ప్రభుత్వం వారు ఉత్తర్వులు ప్యాస్ చేసిరి.



రవీంద్రనాథ టాగూరు, గాంధీమహాత్మునితో సంభాషణము- "గాంధీమహాత్ముని జీవితము" అనే చిత్రములో ఒకదృశ్యము.

## మదరాసుకు క్రొత్తమేయరు

మదరాసు కార్పొరేషన్ మేయరు ఎన్నికలు 4 తేది జరిగినవి. యునైటెడు మున్సిపల్ పార్టీ డిప్యూటీ లీడరు పి. రామదేవుగారు (ఆంధ్రుడు) మేయరుగా ఎన్నుకోబడిరి.

గద్దెరంగయ్య నాయుడు (కాంగ్రెస్ అభ్యర్థి) ఎన్నుకోబడుదని అందరను కొనుచుండిరి కాని కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు ద్రోహము చేయుటచే అదిసాగలేదు.

డిప్యూటీ మేయరు పి. సుబ్రహ్మణ్యంశెట్టి గారు (కాంగ్రెస్ పక్షం) ఎన్నుకోబడిరి.

—


## కనబడుటలేదు-

నెల్లూరుజిల్లా గక్కువారిపాలెము కాపురస్థుడు ఉచ్చి సుబ్రహ్మణ్యము (వయస్సు 28 సం॥) అయిదు ఏండ్లనుండి కనబడుటలేదు. ఆయనతండ్రి శివరామయ్యగారు 19-10-40 దివనిపోయిరి. తనకుమారుని విషయము తెలిసినవారు దయచేసి ఈక్రింది విలాసామాకు తెలుపుదురు గాక యని తల్లి మక్కిలి వేడుచున్నది.

ఉచ్చి లక్ష్మీరాఘవయ్య,
ఉస్మాన్‌సాహెబు పేట,
నెల్లూరు.

ప్రతి మోతాదు ఇంజక్షనువలె పనిచేయును **ఎలిగర్ శాండల్** జి

అన్ని సెగలకు గంటలలో పనిచేయును.

రెండు మోతాదులలో సగము గుణము. పాల్గుమోతాదులలో పూర్తి గుణము.
ఆరు మోతాదులలో శాశ్వత గుణము. పత్యం లేదు! పిచ్చి కారీ లేదు!
గనేరియా ఎంతకఠినమైన దైనను, ఎట్టిమొండిజాతిదైనను, ఎంతపాతదైనను, ఎంత భయంకరమైనదైనను గంటలలో పనిచేయును. క్రొత్తవాటిలోగలుగు చురుకు మంట నిముషములలో తగ్గును.
గనేరియాను రూపుమాపి, ఇంద్రియమును గట్టిపరచి క్రొత్తరక్తమును పట్టించి మిలమిలలాడు తేజస్సు, ఉల్లాసము గలిగించును.

ఒక్క మోతాదు గల పెట్టె 1-కి రు 0-13-0. వీ. పి. చార్జీలు ప్రత్యేకము.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు: **ఆణి అండు కో, బెజవాడ.**

నెల్లూరుజిల్లాకు ఏజంట్లు:—సి. సుబ్బారావు & సన్సు, నెల్లూరు.

స్టాకిస్టులు:—డి. సుబ్రమణ్యం, కావలి; వెంకటేశ్వర అండ్ కో, నెల్లూరు; M S. రామా ఫార్మసీ, ఆత్మకూరు; అల్లూరుడ్రగ్ స్టోర్సు, అల్లూరు; షేకు మహబూబ్ హుస్సేన్, గూడూరు; యల్. గోకుల్ దాస్, పదుగుపాడు; అప్పా అండ్ కో, మద్రాసు; బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ; రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు; ఆశ్చాసియా మెడికల్ హాల్, కాకినాడ; ఎ. యస్. రావు అండ్ కో, బందరు; ది మెడికల్ హాల్, గుంటూరు; తెనాలి; రాజా పెద్ద సుబ్బారాయుడుగారు, నంద్యాల; తదితర ముఖ్యమైన మందులషాపులలో విక్రయం.

## క్రొత్తగావచ్చినవి — త్వరపడుడు!

1. కాశ్మీరపువ్వులన్ కోట్లు, రగ్గులు, స్వెట్టర్లు.
2. బీహారుబాస్ట సర్టింగు.
3. పొందూరు సన్నరకము.
4. చేతితయారు ఖదరుగుండీలు.
5. మహాత్మాగాంధీ బిళ్లలు.
6. ఢక్కాకొమ్ము గుండీలు.
7. చిన్న త్రివర్ణపతాకములు.
8. యరివాడ పెట్టె రాట్నములు.
9. క్రొత్తరకం సిల్కులు.
10. జములునేత దుప్పట్లు.

అఖిలభారత చరఖాసంఘం,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

## వీర్యబంద్ ? పరమ రహస్యం ?

ఈ వృద్ధాప్యంలో నా సంసారసుఖం వస్తుందా? అని సందేహించి నిరాశ చెందినవారున్నారు

కాని మా

### వీర్యబంద్ (రిజిస్టర్డ్)

వాడండి.

ఒకేమాత్ర అరగంటలో విలువఅయిన వీర్యాన్ని వజ్రంవలె గట్టిపరచి జీవితోత్సాహాన్ని యిస్తుంది. స్త్రీ వశీకరాన్ని కల్గిస్తుంది. మంచి సుఖదర్శన్నునిస్తుంది. నపుంసకత్వాన్ని పారద్రోలుతుంది. పుత్రసంతానమిస్తుంది. శుక్లనష్టాన్ని పోగొట్టి బలమును దేహాన్ని యిస్తుంది. 10,000 మందికి పైగా మహారాజులు, జమీందార్లు, గొప్పగొప్ప ఆంగ్లడాక్టర్లు ఉపయోగించి మెచ్చుకొని బంగారు పతకాలు యిచ్చారు. వెంటనే మీరూ పరీక్షించండి.

1 సీసా మాత్రలు [20 రోజులకు] 2 రూపాయలు. ½ సీసా 1-4-0

వీ. పి చార్జీలు ప్రత్యేకం. కేటలాగు ఉచితం.

అమృతరత్నాకరం ఫార్మసీ,
53 గోవిందప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

నెల్లూరు జిల్లాబోర్డువారి నోటిఫికేషన్

# యాలం నోటీసు.

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా యీక్రింద వివరింపబడిన నెల్లూరు జిల్లాబోర్డువారిహక్కు అనుభవములోయుండు రహదారి బంగళాలను, అందులోని ఫలవృక్షములతోసహా వాటివాటికి యెదురుగా కనుపరచిన మకాములలో ఆయాతేదులందు ఆయా అసిస్టెంటు ఇంజనీయర్లవలన బహిరంగముగా యాలంవేయబడును. యాలంలో పాట పెట్టతలచువారు ఆయాతేదులందు వచ్చి పాటపెట్టవచ్చును. హెచ్చు పాటదారునిపేర యాలము తీర్మానము చేయబడును. యాలములో పాల్గొనదలచిన ప్రతి పాటదారుడు యాలమువేయు అధికారివద్ద నూరురూపాయలు ప్రథమ ధరావత్తుకట్టి యాలములో పాల్గొనవలెను. గెలుపొందని పాటదార్లయొక్క ధరావత్తు మొత్తములు యాలం ముగియగనే అక్కడనే వాపసుచేయబడును. గెలిచిన పాటదారు పూర్తి యాలంమొత్తములో నాల్గవవంతు సొమ్మును డిపాజిటుక్రింద చెల్లించవలెను. ఈసొమ్ములో ప్రథమ ధరావత్తు మొత్తంచేరును. యాలము ఖాయముగాబడిన తర్వాత, హెచ్చు పాటదారుడు యాలమువిషయమై తనకు తెలియజేయబడిన పదిరోజులలోగా కొరవయాలము మొత్తమును చెల్లించవలెను. అట్లు చెల్లించుటకు తప్పిన యెడల సదరు నాల్గవవంతు డిపాజిట్టుమొత్తమును నోటీసులేకనే జిల్లాబోర్డుకు దండుగక్రింద తీసుకోబడి సదరు డీఫాల్టరు జవాబుదారిమీదనే తిరిగి యాలం వేయబడును. జిల్లాబోర్డు ఇంజనీయరువారు యేలాటికారణము తెలుపకయే యాలము రద్దుచేయుటకును హక్కుగలిగి వుందురు. యాలం ఆస్తులను జిల్లాబోర్డు నుండి స్వాధీనము చేసుకొనుటకు వలయు యావత్తు ఖర్చులను సదరు ఖాయంపాటదారుడే భరించుకోవలెను.

## షెడ్యూలు

| తాలూకా | గ్రామము | సర్వే నెం. | విస్తీర్ణము | బిల్డింగు సైజు వివరము | అవుట్ హౌసులు | యాలముయొక్క తేది గంట స్థలము. | బిల్డింగు యొక్క సరిహద్దులు |
|---|---|---|---|---|---|---|---|
| కోవూరు | తేగూరు | 793/2 | 0.81 | 34 1/3' × 28¼' మధ్య హాలు యిరుప్రక్కల కొట్లు, టేకుసామాను, పైన మంగుళూరు పెంకు | 23' × 15 1/3' రెండుగదులు నాటుకొయ్య, నాటు పెంకు | తేగూరులో 6—1—1941 సోమవారం మధ్యాహ్నం 2 గం. | ఉత్తరము 793/1<br>తూర్పు 793/1<br>దక్షిణము 804<br>పడమర 793/1 |
| కోవూరు | విడవలూరు | 501/3<br>503/3 | ఖాళి మినహాయించి 2.10 | 35 1/3' × 28¾' మధ్యహాలు యిరు ప్రక్కల చిన్నగదులు, నాటుకొయ్య, వాసాలు, వెదురు రీపర్లు, నాటుపెంకు | 13½' × 11¾' నాటుకొయ్య నాటు పెంకు | విడవలూరులో 10-1-1941 శుక్రవారము మధ్యాహ్నం 2 గం. | ఉత్తరము 501/3 - 503/1<br>తూర్పు 501/3 - 503/3 ఖాళి స్థలము<br>దక్షిణము 439<br>పడమర 503/1 |
| కందుకూరు | ఉలవపాడు | 624 | 10.0 | 37½' × 27¾' మధ్యగది 18' × 12' చుట్టూ 6 వరండా, రెండు ప్రక్కల కొట్లు నాటు పెంకు, టేకుసామాను సున్నముతో రాతి కట్టడము | 24' × 22' రెండుగా భాగించబడి యున్నది. మధ్య గోడ ఒక వైపున స్టోరు వంటశాల. రెండవ వైపున రెండు గాడీఖానాలు. 8' దయా మీటరు గల బొంత రాతిబావి. ఆవరణములో షుమారు 380 ఫల వృక్షములు— | ఉలవపాడులో 6—1—1941 సోమవారం మధ్యాహ్నం 2 గం. | |

జిల్లాబోర్డు యింజనీరు ఆఫీసు, నెల్లూరు,
తే 15—10—40 ది

యస్. దుర్రాని,
—జిల్లాబోర్డు ఇంజనీరు.

## కోవెలకుంట్ల

కాటంరెడ్డి రామిరెడ్డి, (బుచ్చిరెడ్డిపాలెంనివాసపుడు) అనువతను తాను కాంగ్రెసు వర్కరని ఈ గ్రామములలో తిరిగి అమాయకులగు ప్రజలను మోసపుచ్చి ద్రవ్యమును తీసుకొని పరారయినాడు. ఆ డు మోసగాడు. నల్లగానుండును, పొడవు సుమారు 5 అ॥ 7 అం॥ నుండుకొట్టుకొని యుండును. కోవెలకుంట్లనుండి ఈతడు తాడిపత్రికి పోయి అచ్చటనుండి గుత్తికి పోయినాడు. తనను శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారుగా తెలియునని యు, ఆయన తన్ను ఈప్రాంత్యములలో ప్రచారము చేయుటకు పంపెనని చెప్పుకొని తిరుగుచున్నాడు. కావున ఈతని మాటలకు కాంగ్రెసు మెంబర్లు లోబ్బడకూడదని హెచ్చరిక.

ఎ. లక్ష్మీనారాయణ,
బి. అంకిరెడ్డి.

---

## గూడూరు

ఏపల్లెలో చూచినా, ఏకోనలోపట్టినా యీ దినాల్లో కనీసం ఒకపుస్తక భాండాగారమైనా వుంటూవుంది. మావూరు ప్రపంచానికె ప్రఖ్యాతి చెందినా ఒక్కపుస్తక భాండాగారానికి నోచుకోలేదు. శ్రీ పాంబశివరావుగారు స్థాపించిన రాజ్యలక్ష్మి పుస్తక భాండాగారాన్ని పట్టుకొని గుడ్డేటి సుబ్రహ్మణ్యం తల్లక్రిందుల తపసుచేసినా యేం ప్రయోజనం! ఏదాలెకన్నా కాస్త అభిమాన ముంటేగా! మా అయ్యలారా! ఒక్క గ్రంథాలయాన్ని స్థాపించండి. పేరుచెప్పుకొని చదువుకుంటాం.

—గ్రంథాభిలాషి.

---

## నాగినేని వెంకయ్యగారిపై కేసు

శ్రీ నాగినేని వెంకయ్యగారిమీద పెట్టబడిన డి ఫెన్సు ఆక్టు కేసు గుంటూరు సెషన్సుజడ్జీకోర్టులో అపీలు దాఖలు కాబడి తే 1.11.40 ది వాయిదా వేయబడెను. ఆదినము జడ్జీగారు మున్సబుకోర్టు తనిఖీకి వెళ్లినందున మరల హియరింగుకు 29.11.40 తేదికి వాయిదా వేయబడెను.

---

## భారత సోదరా!

ఊరక నోటబుట్టిన క
యుక్తుల తర్జనభర్జనంబుచే
లా రథనమ్ముమాని యిక
నైన స్వధర్మ మెంతెంగి లోకత చ
ల్లార కమున్న మేల్కొను డ
నంత నిరాశకు లెక్కనార మా
దారికలేదు - నిన్నలను
తక్కిన చెయ్దములన్ని పోడిరా!

ఓరగపోచితంబులగు
విప్లవగాథలు, ప్రేమవాస్యగా
ధారలజిందె నేటికి స్వ
ధర్మనిరూపణ జేసిచూపి ని
స్సారము లైన చూపెనుల
స్వార్థపరత్వపు నీతికీపులిక
మా నమునర్చి కూర్చెదు ని
మారవ ధార్మిక విప్లవమ్ము ఓ
భారత పుత్రకా! చిలుక
ధ్యానము నట్లగయునేయు మక్కలిక

—గుడ్డేటి వీరసుబ్రహ్మణ్యం.

---


50 సంవత్సరములుగా ప్రఖ్యాతి చెందిన

**మదనమంజరి మాత్రలు**

ధాతుక్షీణత మలబద్ధకము, స్వప్న స్ఖలనము, వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీ రు 1

మదనమంజరి ఫార్మసీ,
(Z) 184 చైనా బజారురోడ్డు, మదరాసు.
నెల్లూరు: ఆర్యక్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.
కావలి : ఓరియంటల్ స్టోర్సు.




ఒకసారి "వెల్‌కమ్" బీడీ త్రాగిచూచిన దానిసువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—

**ఉచితము.**

మీరు గనోరియా (సెగ లేక పచ్చ కాక) అను వ్యాధి నుండి బాగుపడదలచిన మాచే వ్రాయబడిన:

"సెగరోగము"


అను పుస్తకమును చదువుడు. మీరు కార్డు వ్రాసిన తక్షణమే సుందరమగు పుస్తకము ఉచితముగా పంపెదము.

గనోలిన్ లేబరేటరీ,
నెల్లూరు.

**రేడియో మార్టు**

(కోమలవిలాస్ యెదుట)
ట్రంకురోడ్డు, నెల్లూరు.


గవర్నమెంటు సర్టిఫికేట్లుపొంది, అనుభవము గల రేడియో నిపుణులచే అన్నిరకముల రేడియోసెట్లు రిపేరు చేయబడును. క్రొత్త రేడియోలు, వాటిసామానులు ప్రోగ్రాం పుస్తకాలకూడ చవుకగా దొరకును.




**మావద్ద దొరకును**

మావద్ద 24 N. P. H. బ్రిటానియా బాయిలరు, 12 × 24 K. Class యింజను, మిల్లు సామానులు ఉన్నవి. కొయిటి రెండు పురువులు మార్షల్ కంపెనీవారివి.

వివరాలకు
యస్. వరదరాజులనాయుడు,
ఉస్మాన్ సాహెబ్ పేట, నెల్లూరు.






డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.



సుప్రసిద్ధములగు మా 350 రకముల మందులును, ఔషధములును, మా పేటెంటు మా గ్రంథములును, "సుధ" యనెడి మా మాసపత్రికయు ప్రతిగ్రామమునందలియు, మా స్టాకిస్టులవద్ద కూడ దొరకును.—

డాక్టరు. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.
బెజవాడ (లేక) రాజమండ్రి.

రు 3 లు- స్పెషలు వస్తువులు రియల్, లీవర్, వాచ్. స్విట్జర్లాండులో చేయబడినవి. 18 క్యారెటు, గోల్డన్ కేసు, లీవరు, సుందరమైన గడియారం రు 5-15-0. నెం 3. క్రోమియం కేసు లీవరుగడియారం రు 4-12-0. నెం 4. జ్యూయల్ ఫౌంటాన్ లీవరు గడియారం గోల్డు 7-15-0. నెం 5. పాకెటు గడియారం 3-0-0. అన్నిగడియారములు క్రొత్తవి కరెక్టు గంటను చూపును. 5 సంవత్సరములు గ్యారంటీ. ఒకసారి వాడిన మీకే తెలియును. పోస్టేజి 8 అణాలు ఎక్స్ట్రా.




Wellingdon Watch Co (Z) Matunga, Bombay No. 19

**ది బెస్టు రబ్బరుస్టాంపు కంపెనీ, మదరాసు.**

అన్నివిధములైన ఫస్టుక్లాసు రబ్బరుస్టాంపులకు, ఫ్యాన్సు బాడ్జీలకు, నేముప్లేట్లకు, మీ ఆర్డర్లు మా ఏజంటుద్వారా యివ్వండి. సకాలములో చేసి యిచ్చెదము. లేనిచో డబ్బు వాపసు.

ఏజంటు:—సి. ఆర్. రావుసాహెబు,
37, వేమగంటివారివీథి - నెల్లూరు.

# వార్తా సంగ్రహం

## జిన్నాగారి ప్రకటన:

ఇండియాయొక్క ప్రస్తుత పరిస్థితిని గురించి జిన్నా గారిలా ప్రకటన చేశారు.

"క్రైస్తాయిగారి విధానము "కేంద్రప్రభుత్వం వందుగాని రాష్ట్రప్రభుత్వము వందుగాని పేరుకు అధికారమిచ్చినట్లేగాని నిజముగా గాదు. మన యొక్క సహాయముగాని, మనతోడి కలయిక గాని గౌరవమైన పద్ధతులచే ప్రభుత్వముచే కోర బడియుండలేదు. మనకు ప్రభుత్వమందు నిజమైన భాగమివ్వబడలేదు. ఇదిగూడగాక పాలస్తీనా దేశ విషయంలో బ్రిటీషువారు అవలంబించువిధానం మా ముస్లింలకు నచ్చడంలేదు."

'ముస్లిందేను జరుపడమును గురించి జిన్నా గారిలా అన్నారు.

"ఇతర దేశములోనున్న ముస్లింలకు, మాకు ఏర్పడివుండే సంబంధ బాంధవ్యాలను పెంపొందించి సఖ్యతను వృద్ధిపరుచడానికే ఈ 'ముస్లిందినాన్ని' జరుపుతున్నాము. ఆరోజు సభలు జయప్రదంగా జరిపి ముస్లింలయొక్క స్వాతంత్ర్యానికి, అధికారానికి భంగం వాటిల్లకుండా అందరూ దైవప్రార్థనలు చేయవలయును. విదేశీయులు తమపై దండెత్తి వచ్చునో మనమంతా ఏకమై వానినెదిరించవలయును."

★

## వెల్లూరు జైల్లో లాఠీచార్జీ ఖండనము

వెల్లూరుసెంట్రల్ జైలులోని రాజకీయనిర్బంధితులపై చేయబడిన లాఠీప్రయోగాన్ని ఖండించుచూ తగు విచారణ ప్రభుత్వముచే జరుపబడవలెనని నెల్లూరు మున్సిపల్ కౌన్సిలు వారు 1 తేదీ తీర్మానించారు.

★

## విద్యార్థుల అసమ్మతి.

ఆం. రా. విద్యార్థిసంఘ కార్యదర్శి కె. శ్రీరామమూర్తి గారిని అరెస్టు చేసినందుకై తమ నిరసనను తెల్పుతూ పెదనందిపాడు విద్యార్థి సంఘంవారు 1 వ తేదీనాడు సమ్మెచేశారు. సాయంత్రం 4 గంటలకు కామ్రేడ్ కోటయ్యగారి అధ్యక్షతన విద్యార్థులు సమావేశమై ప్రస్తుత రాజకీయ పరిస్థితులనుగూర్చి ఉపన్యసించిరి.

★

## నెల్లూరు విద్యార్థి సంఘం.

పై సంఘ కార్యనిర్వాహక వర్గము గత 28 తేది సాయంత్రము వి. అనంతరామయ్యగారి అధ్యక్షతన సమావేశమై ఈక్రింది తీర్మానముల గావించెను:—

(1) ఈసంఘము నవంబరులో ఆఖరువరకు, సభ్యులను చేర్చవలసినదిగా తీర్మానించుచున్నది.

(2) ఈ సంఘము నిరోజన ప్రచారమును గావించుటకై ఏ ఇతరసంఘములతో చేరి పని చేయజాలదు. ఏలననగా అట్టి ప్రచారములను, విద్యార్థిసంఘ యాజమాన్యమున నే జరుపుట సమంజసమని ఈ సంఘాభిప్రాయము.

(3) ఈ సంఘము, ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘ కార్యదర్శిగారైన శ్రీ కె. శ్రీరామమూర్తి గారిని, అరెస్టుచేయుటలో మద్రాసు ప్రభుత్వం వారి చర్యను తీవ్రముగా నిరసించుచు, అతనిని శీఘ్రముగా విడుదలచేయవలసినదిగా కోరుచున్నది.

యమ్. మాధవరావు,
నెల్లూరు విద్యార్థిసంఘ కార్యదర్శి.

★

## సింధు రాష్ట్రంలో మళ్లీ రక్తపాతం.

### ప్రధాన మంత్రి మీర్ బందేఆలీ ప్రకటన.

"సుక్కూరు జిల్లాలో కొత్తగాడివిజన్ నందు కొన్ని రోజులనుండీ అక్కడనివసించే అమాయకులైన హిందువుల హత్యజరుగుచున్నది. అది చాల అన్యాయం. ఈహత్యలకు బలిఅయిన వారి కుటుంబాలకు మా సానుభూతిని తెల్పుతున్నాము

వేలకొలదిముస్లింలు జైళ్లలోవున్నారు. వీర్లపై ఆధారపడివుండే కుటుంబాలు ఎన్నిబాధలు పడుచున్నవి. ఇందుమూలంగా ముస్లింలు ముస్లిం సంఘానికే గర్భశత్రువు లవుతున్నారని స్పష్టపడుతున్నది.

మనమందరమూ ఈవిషమపరిస్థితుల్లో బ్రిటీషు ప్రభుత్వానికి సాయపడాలె. ఇప్పటి వరకూ శాంతి రక్షణకు నేను శక్తివంచనలు లేకుండా పాటుబడ్డాను. ఇకమీదగూడ పాటుబడతానని వార్తాపత్రికలకు పూచీఇస్తున్నాను. కనుక వార్తాపత్రికలు ఈ నా ప్రకటనా భావాన్ని గుర్తిస్తున్నారని నమ్ముచున్నాను." అని సింధురాష్ట్ర ప్రధాని ప్రకటిస్తున్నాడు.

★

## అబ్దుల్లా హరూన్ ప్రకటన.

సింధురాష్ట్రీయ ముస్లింలీగుఅధ్యక్షులు అబ్దుల్లా హరూన్ గారు ప్రకటనగావిస్తూ రాజీతనాన్ని అణిచివేయడానికి ప్రస్తుత సింధుప్రభుత్వ మంత్రివర్గం జరుపుతున్న ప్రయత్నాలకు ప్రజలుసహాయపడెదరని కోరుచున్నామనిరి. పీర్ పంపిన సందేశాన్నిగూడా హరూన్ గారు ప్రకటించిరి. పీర్ గారు తమ సందేశంలో అమాయికపు ప్రజల హత్యకు ఇస్లాం సమ్మతించదనిరి. వారుచేయుపని చాలనీచమైన దనియూ దానిని వెంటనే నిల్పి వేయవలెననియూ చెప్పిరి.

★

## చెన్నరాష్ట్రపు కలెక్టర్లసభ.

చెన్నరాష్ట్రము నందలి కలెక్టర్లందరిసభ జనవరి 3 వ వారమునందు జరుగును. పరిపాలన వ్యవహారములు యుద్ధమునకు తోడ్పడుట మున్నగు విషయములను గూర్చి చర్చింతురని తెలియుచున్నది.

★

## విమానప్రయాణ సౌకర్యం.

"టాటా" వైమానిక సర్వీసువారి తీర్మానం ఫలితంగా బొంబాయి - ఢిల్లీరూట్ మీద ప్రయాణీకుల చార్జీ 4 వ వంతు తగ్గించబడింది. గత 8 ఏండ్లుగా ఈకంపెనీవారి సర్వీసు 15 లక్షల మైళ్లు ప్రయాణం చేసిందట.

★

## సముద్రపు టాంకులు.

గత ఐరోపా సంగ్రామ కాలమందు ఇటాలీయనులు సముద్రపుటాంకులను తయారుచేసి 1918 సంవత్సరంలో ఆస్ట్రియా దేశపు రేవుల మీదకు పంపియుండిరి కాని, శత్రువులు వానిని కనిపెట్టి ముంచివేసిరి.

ఈసముద్రపు టాంకులకు రేవులలోవుండే ఆటంకములేవిన్నీ బాధింపజాలవు. జిబ్రాల్టరు రేవులో కొన్ని నావలను టార్పెడో చేయుటకు ఏవిధమైన ప్రత్యేకయంత్ర సాధనమును ఉపయోగించి యుండిరో బ్రిటీషు నౌకాదళ శాఖవారు వెల్లడించలేదు.





నకలుమందులను చూచి మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము





# అమృతాంజనము




## తామర మందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూటలతో నిర్మూలము చేయును



నెల్లూరు డి॥ ము॥ కో

O. S. No. 434 OF 1940

Between:—

సౌదాగర్ అహమ్మద్ ఖాన్ ... వాది.

AND

1. సయ్యద్ ఇస్మాయిల్ సాహెబ్ వగయిరాలు

2. ఖాబుబీబీ వురఫ్ ఫజల్ ఉన్నీసాబీబీ సాహెబా అనువారు మెుII— ప్రతివాదులు

## Notification.

వాది తనకు ప్రోనోటుతాలూకు చేరవలసిన బాకీ అసలుఫాయిదాలను రాబట్టుకొనుటకు గాను పైనెంబరున నీ వగయిరాలమీద దావా వేసి యున్నాడు. సదరు దావానోటీసు నిమిత్తం తే 22-11-40 దికి వాయిదా వేయబడియున్నది గనుక సదరుతేది పగలు 10 గంటలకు నెల్లూరు డి॥ ము॥ కోర్టువారి యెదుట హాజరయి నీకుగల ఆక్షేపణలను కోర్టువారితో మనవి చేసుకొనవలెను. లేదా అధికారంగల లాయరుద్వారా నైనను నీ ఆక్షేపణలను దాఖలుచేసుకోనేది. అట్లు జరిగించని యెడల నిన్ను యక్సుపార్టి చేసి నపరోక్షమందు సదరు దావా తీర్మానించబడునని తెలుపడమైనది.

కోర్టువారి ఉత్తర్వు ననుసరించి యీ ప్రచురణ చేయడమైనది.

నెల్లూరు 4-11-40 } జి. సంజీవరావు, వాదివకీలు.




... యినస్పెక్టర్లు, ట్రైవర్లు ... ములు గ్రహించు కొందరి సుమాస్తాలచేతుల్లో కీలుబొమ్మలు కాబట్టి ప్రమోషన్లు, కొత్తగా యిచ్చు విషయంలో వీళ్లు డిస్ట్రిక్టుఆఫీసర్లను రికమెండేషన్లుచేసి ఒప్పించగల అధికారము గల్గివున్నంత కాలము లంచగొండితనము పోదు. కాబట్టి ఏజంటుగారి అభిప్రాయప్రకారం లంచగొండితనము నశించవలెనంటే ప్రస్తుతం ప్రమోషనుల విషయములోను ఉద్యోగములనిచ్చు విషయములోను అవలంబించబడు విధానమును పూర్తిగా అరికట్టవలెనని ఆయనను (రైల్వే ఏజంటుగారిని) యీ సభవారు కోరుచున్నారు.

2. చిట్రగుంటలో పనిచేయు 4 వ నెంబరు గ్యాంగి మేట్ నై. నరసయ్య అనువతడు తన డ్యూటిని తే 11-9-40 దీన నెరవేర్చుచుండగా అతడిమీద పగపెట్టుకొనివున్న ఎ. పి. డబ్ల్యు ఇన్స్పెక్టరుగారు అతనిని పిలచి దుర్భాషలాడి మెడపట్టుకొని బలముకొద్ది గెంటించుచు కొంతదూరమువరకు నెట్టుకొనిపోయినమీదట పై నరసయ్య అసిస్టెంటు ఇంజనీరుగార్కి రిపోర్టుద్వారా తెల్పుకొన్నను ఇప్పటికి జవాబులేదు. కావున వెంటనే ఎ. పి. డబ్ల్యు యిన్స్పెక్టరుగారి జీతము తగ్గించి యితరచోటికి మార్పించు ప్రయత్నమును చేయవలెనని చిట్రగుంట సెక్షను అసిస్టెంటు ఇంజనీయరుగారిని యీసభవారు కోరుచున్నారు.

3. ఇండ్లలో జరుగు మరణము, జబ్బు మొదలగు విషయములలోగూడ రైల్వే ఉద్యోగులకు సెలవులు దొరకుటలేదు. అట్టి తరుణములో కార్మికుడు విధిలేక నిలుపబడినయెడల వార్నింగు, డిస్మిస్, పనిలోనుంచి తీసివేయుట మొదలగు శిక్షలకు గురిచేయబడుచున్నాడు. అందువలన రైల్వే డిస్ట్రిక్టుఆఫీసర్లు ఈవిషయములో తొందరగా కలుగజేసికొని కార్మికునకు అవసరము గల్గినపుడు తప్పక లీవు దొరుకు వసతులను కల్పించవలసిన బాధ్యత ... వేయుచు వారు దీనిని క్రమముగా అనుసరించునట్లు ... వ్యవస్థను తాము స్వయంగా స్వీకరించవలసినదని డిస్ట్రిక్టు ఆఫీసర్లను యీసభవారు కోరుచున్నారు.

—

### తమాషా:


ఏమోయి డ్రైవరు, కండక్టరుగార్లూ ఇక మా ఆటలు సాగవేమో నే?

ఏమి సంగతి?

మీ ప్రాణాలు ... పెట్టి ...

ఇంకేనా? ఇకనుంచి రూపాయకు అర్ధణవస్తే ... రూపాయకు అయిదణాల ... తనిఖీ ...రెండు ... గాలిస్తే సరిపోదా!

—బి వి. స్వామి.



# 9-11-40

ఆంధ్ర దేశములో

యీ దిగువ నగరములలో

— విడుదల —

| | |
|---|---|
| బెజవాడ | మారుతి సినిమా |
| విశాఖపట్నం | పూర్ణాథియేటర్ |
| కాకినాడ | సినిమా మెజస్టిక్ |
| బందరు | మినర్వా టాకీస్ |
| గుంటూరు | సరస్వతీ టాకీస్ |
| తెనాలి | వెంకటేశ్వర టాకీస్ |
| ఏలూరు | రామకృష్ణాటాకీస్ |
| సికింద్రాబాదు | రాజేశ్వరీ టాకీస్ |
| రాజమండ్రి | కృష్ణాపిక్చర్ పాలెస్ |




9 విడుదల

# నెల్లూరు న్యూ టాకీ పిక్చరు పాలెస్

సముజ్వల సాంఘిక చిత్రానికి సుస్వాగతం యివ్వండి

వివరాలకు : శ్రీ జగదీ... ఫిలిమ్సు, ... ఆరమ్మరోడ్డు, కీల్పాక్, మద్రాసు.


Print... ...sher, and Editor: N. V. ... ...yudu, Zamin Ryot Power Press, ... Danduvari St. Nellore,